



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
ఏప్రిల్ 30, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## శభాష్... లోకేశ్ వర్కింగ్ స్టయిల్‌ను అభినందించిన సీఎం చంద్రబాబు

- టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేశ్
- లోకేశ్‌ను అభినందించి, ద పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన చంద్రబాబు
- సీనియర్లు, జూనియర్ల కలయికతో నూతన కమిటీల కూర్పు
- ప్రతిపక్షంపై తీవ్ర విమర్శలు, క్రమశిక్షణతో మెలగాలని నేతలకు సూచన
- రాష్ట్ర పునర్నిర్మాణం, సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించామని వెల్లడి

తెలుగుదేశం పార్టీలో నూతనోత్సాహం నింపుతూ, భవిష్యత్ కార్యాచరణకు స్పష్టమైన సంకేతాలిస్తూ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, లోకేశ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "శభాష్ లోకేశ్" అంటూ ఆయన పనితీరును కొనియాడారు. కేవలం పర్మిషన్లతో కాదని, పనితోనే పదవులు వస్తాయని నిరూపించారని ప్రశంసించారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభ అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చంద్రబాబు... పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ లోకేశ్ ప్రతిభ, పట్టుదలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ప్రతిపక్షంలో ఉన్నప్పుడు లోకేశ్ అత్యంత కీలక పాత్ర పోషించారు. కార్యకర్తలను నిరంతరం చైతన్యవంతం చేశారు. అధికారంలోకి వచ్చాక పార్టీని మరింత ముందుకు నడిపిస్తున్నారు. కార్యకర్తల సంక్షేమం నుంచి శిక్షణా తరగతుల వరకు అన్ని బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. 20 లక్షల ఉద్యోగాల హామీని నెరవేర్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఈరోజు ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు

(మిగతా 2వ పేజీలో)

# తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు సీఎం గ్రీన్‌సిగ్నల్

### 150 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మాణానికి ఆమోదం

- 100 టీఎంసీల నీటిని ఎల్లంపల్లికి మళ్లించే లక్ష్యం
- మహారాష్ట్రతో తక్షణ చర్చలకు అధికారులకు ఆదేశాలు
- కేంద్ర సహకారంతో అనుమతులు సాధించాలనే వ్యూహం
- తక్కువ వ్యయంతో గ్రావిటీ ద్వారా నీటి తరలింపుపై దృష్టి
- మేడిగడ్డ పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలన్న సీఎం ఆదేశం



హైదరాబాద్: ప్రాణహిత--చేవెళ్ల పథకానికి కొత్త ఊపిరి పోస్తూ ఆదిలాబాద్ జిల్లాలోని తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 150 మీటర్ల ఎత్తుతో నిర్మాణం చేపట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనుమతి ఇచ్చారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 100 టీఎంసీల నీటిని ఎల్లంపల్లి వైపు మళ్లించే అవకాశముందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. నిర్మాణం వల్ల పొరుగు రాష్ట్రం మహారాష్ట్రలో ముంపు ప్రభావం తక్కువగా ఉంటుందని అంచనా వేస్తూ, అవసరమైతే పరిహారం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వంతో తక్షణ చర్చలు ప్రారంభించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఈ అంశంపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో నీటిపారుదల, వ్యవసాయ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రాజెక్టు నిపుణులు పాల్గొన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలు, నీటి వినియోగ సామర్థ్యం, వ్యయ అంచనాలు తదితర అంశాలపై కన్సల్టెన్సీ సంస్థ సమగ్ర నివేదికను సమర్పించింది. వివిధ ఎత్తులపై నిర్మాణం చేస్తే కలిగే లాభనష్టాలను వివరించిన అనంతరం, 150 మీటర్ల ఎత్తు ఉత్తమ ఎంపికగా నిపుణులు సూచించారు. మునుపటి ప్రణాళికల ప్రకారం ఈ ప్రాంతంలో 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మాణం ప్రతిపాదించబడింది. అయితే కాళేశ్వరం పునర్వ్యవస్థీకరణ తర్వాత నీటి మళ్లింపును తగ్గిస్తూ ప్రాజెక్టు రూపురేఖలు మారాయి. ప్రస్తుతం మళ్లీ విస్తృత ప్రయోజనాల దృష్ట్యా పాత నిర్మాణాలను వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే వేల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాల్వలు, మౌలిక వసతులను ఉపయోగించుకునేందుకు ఈ కొత్త ప్రతిపాదన ఉపయుక్తంగా ఉంటుందని అధికారులు వివరించారు. ప్రాజెక్టు అమలుతో ఆదిలాబాద్‌తో పాటు పరిసర మెట్టప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందుబాటులోకి వస్తాయని

(మిగతా 2వ పేజీలో)

## కవితకు 'టీఆర్ఎస్' షాక్.. పార్టీ పేరును రిజిస్టర్ చేయవద్దని ఈసీకి లేఖ!



- ఈసీకి తెలంగాణ రాజ్య సమితి అధ్యక్షుడి లేఖ
- 2023లోనే తెలంగాణ రాజ్య సమితి (టీఆర్ఎస్)ని రిజిస్టర్ చేయించినట్లు వెల్లడి
- టీఆర్ఎస్ పేరుతో మరో పార్టీని రిజిస్టర్ చేస్తే తనకు నష్టం జరుగుతుందని వెల్లడి




## తెలంగాణలో రిటైర్డ్ ఉద్యోగులకు రూ.1,000 కోట్ల బకాయిలు విడుదల

- 2025 అక్టోబర్ వరకు ఉన్న పెండింగ్ బకాయిలు క్లియర్ చేసిన ప్రభుత్వం
- నిధులు విడుదల చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ
- భవిష్యత్తులో చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేసేందుకు నిర్ణయం

## అన్న ప్రేమ వ్యవహారం.. మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

- వికారాబాద్ ఎస్పీ కార్యాలయంలో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధులు
- అన్నపై ప్రియురాలు ఇచ్చిన వేధింపుల కేసులో చెల్లెలి పేరు
- ధారూరులో అద్దె గదిలో ఉరేసుకుని బలవన్మరణం



## కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ సమర శంఖం

- డిక్లరేషన్ల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలనే నిర్ణయం
- మే 6న వరంగల్, 9న హైదరాబాద్‌లో కీలక సమావేశాలు
- కాంగ్రెస్ సభల చోట్లే ప్రతిస్పందన సభల వ్యూహం
- క్షేత్రస్థాయిలో పోరాటాలకు పార్టీ సన్నద్ధం
- రానున్న స్థానిక ఎన్నికల దృష్ట్యా కార్యాచరణ వేగం
- సభ్యత్వ నమోదు, కమిటీలు, శిక్షణపై సమాంతర దృష్టి



హైదరాబాద్: సంస్థాగత బలోపేతానికి ప్రాధాన్యత ఇస్తూనే ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాటాలను మరింత ఉధృతం చేయాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఇటీవల జరిగిన సమావేశాలు, పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల తర్వాత ఏర్పడిన ఉత్సాహంతో ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా కార్యాచరణను వేగవంతం చేస్తోంది. ముఖ్యంగా గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రకటించిన డిక్లరేషన్ల అమలుపై ప్రభుత్వం నిలదీయాలని వ్యూహరచన చేపట్టింది. ఈ క్రమంలో కాంగ్రెస్ డిక్లరేషన్ సభలు జరిగిన ప్రాంతాలనే లక్ష్యంగా చేసుకుని అక్కడే ప్రతిస్పందన సమావేశాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తొలి విడతగా మే 6న వరంగల్‌లో రైతు డిక్లరేషన్ అమలుపై (మిగతా 2వ పేజీలో)

# బెంగాల్‌లో హోరాహోరి!



- ఎగ్జిట్ పోల్స్ అంచనాల్లో తీవ్ర గందరగోళం
- టీఎంసీదే ఆధిపత్యమని కొన్ని.. కమలమే ముందంటూ మరికొన్ని
- తమిళనాడులో స్టాలిన్‌కు మళ్లీ అవకాశం అంటున్న సర్వేలు
- కేరళలో మార్పు గాలులు.. కాంగ్రెస్ కూటమికే జోరు
- అస్సాం, పుదుచ్చేరిలో ఎన్డీయేకు అనుకూల సంకేతాలు
- ఐదు రాష్ట్రాల్లో ఫలితాలపై ఉత్కంఠ పరాకాష్టకు

# అతిధుల-బంధుమిత్రుల కోలాహలం మధ్య మాద వారి వివాహ మహోత్సవ వేడుక!

### హాజరైన మంత్రి సీతక్క
### ఎమ్మెల్యే వేముల వీరేశం- ఎమ్మెల్సీ బల్మూరివెంకట్
### మాజీ ఎమ్మెల్యే నోముల భగత్
### బిఆర్ఎస్ నేత క్యామ మల్లేష్





వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో : మన్సురాబాద్ కె.వి.ఆర్ కన్వెన్షన్ హాల్ లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మాద పద్మ - లెక్చరర్ విద్యాసాగర్ గౌడ్ గార్ల కుమార్తె వాణి- భగత్ ల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు, రాష్ట్ర, జిల్లా గౌడ సంఘం నాయకులు, పత్రికా ప్రతినిధులు, బంధుమిత్రులు కృష్ణ గౌడ్ -రేణుక, మాద సత్యం గౌడ్- పద్మ, మాద నాగరాజుగౌడ్- అన్నపూర్ణ, మాద కృష్ణ గౌడ్- సుజాత, మాద హరికృష్ణ గౌడ్- హరిత, మాద సాయి నితీష్ గౌడ్-జయ శ్రీ, రాచకొండ జయమ్మ, కృష్ణయ్య గౌడ్, లింగాల సంతు రాజు గౌడ్ చిత్తలూరి యాదగిరి గౌడ్- వెంకటలక్ష్మి, బూర వెంకట్ గౌడ్- రేణుక, చిత్తలూరు అన్వేష్ గౌడ్, కొండ నరేష్ గౌడ్- విజేత వివాహ మహోత్సవానికి హాజరయ్యారు

# సచిన్ అగర్వాల్ వివాహ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన - కృష్ణ గోపాల్ సేవా సమితి

### అనాధ పాఠశాల విద్యార్థులకు
### అల్పాహారం ఏర్పాటు చేసిన--కపిల్ కుమార్ అగర్వాల్





వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో : కృష్ణ గోపాల్ సేవ సమితి కార్యదర్శి సచిన్ అగర్వాల్ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కృష్ణ గోపాల్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ ఆధ్వర్యంలో నిరుపేద పాఠశాల విద్యార్థులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. వారిద్దరి జీవితాల్లో సుఖ సంతోషాలు వర్ధిల్లాలని, వారు ఎంతో సంతోషం తో గడపాలని నిరుపేదలకు మా సంస్థ తరఫున సేవ చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్, కోశాధికారి కుష్ అగర్వాల్, ఇతర సభ్యులు సతీష్ యాదవ్, సునీల్ దరాడే, సురేష్ ధావలే మరియు ఆకాష్ ధావలే కూడా వారిద్దరికీ అభినందనలు తెలిపారు.



# మోదీ హైదరాబాద్ సభకు 'జనాగ్రహ సభ'గా నామకరణం

### మే 10న తెలంగాణలో పర్యటించనున్న మోదీ
### సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగసభ
### 3 లక్షల మందిని సభకు తరలించే లక్ష్యంలో బీజేపీ శ్రేణులు

మే 10వ తేదీన ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటంచనున్నారు. కేంద్రంలో మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధాని తొలిసారిగా తెలంగాణకు వస్తుండటంతో, దీనిని ఒక చారిత్రాత్మక విజయ సంకేతంగా మలిచేందుకు రాష్ట్ర బీజేపీ సర్వశక్తులూ ఒడ్డుతోంది. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు 'జనాగ్రహ సభ'గా రాష్ట్ర బీజేపీ నేతలు నామకరణం చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, విపక్ష బీఆర్ఎస్ వైఫల్యాలపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను (ఆగ్రహాన్ని) ఓట్లుగా మలుచుకోవాలన్నది బీజేపీ ఉద్దేశ్యం. ఈ సభను రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా నిర్వహించేందుకు బీజేపీ నేతలు సన్నద్ధమవుతున్నారు. సుమారు 3 లక్షల మందిని సభకు తరలించడం ద్వారా అటు కాంగ్రెస్‌కు, ఇటు బీఆర్ఎస్‌కు తమ బలాన్ని చాటాలని భావిస్తున్నారు. మరోవైపు, కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, జహీరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్, రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ, నేషనల్ హైవేల విస్తరణ వంటి భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయడం ద్వారా 'డబుల్ ఇంజిన్ సర్కార్' ఆవశ్యకతను ప్రధాని నొక్కి చెప్పనున్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, హైదరాబాద్, సైబరాబాద్ పరిధిలో పట్టు సాధించేందుకు మోదీ పర్యటనను ఒక గొప్ప అవకాశంగా వాడుకోవాలని కమలనాథులు భావిస్తున్నారు. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ బిల్లు అంశాన్ని ప్రస్తావించడం ద్వారా మహిళా ఓటర్లను ఆకర్షించే అవకాశం ఉంది.

## ఉద్యమకారుడైన తండ్రిని విమర్శించి కవిత మర్యాద పోగొట్టుకున్నారు: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**తండ్రికి విలువ ఇవ్వని ఆమె తెలంగాణ అమ్మ ఎలా అవుతుందని ప్రశ్న**

**డబ్బులుంటే పార్టీ పెట్టడం పాన్ షాప్ పెట్టినంత సులభమైపోయిందని ఎద్దేవా**

**అన్నమీద కోపంతో తండ్రిని విమర్శించడం సరికాదని వ్యాఖ్య**

తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలు కవిత తన తండ్రి కేసీఆర్‌ను విమర్శించి మర్యాద పోగొట్టుకున్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ఉద్యమకారుడని, అలాంటి వ్యక్తిని తన మొదటి సమావేశంలోనే విమర్శించడం బాధేసిందని అన్నారు. కవిత తన పార్టీ ప్రకటన సమయంలో పలుమార్లు తనను తాను అమ్మగా చెప్పుకున్నారని, కానీ తండ్రికి విలువ ఇవ్వని ఆమె తెలంగాణకు అమ్మ ఎలా అవుతారని ప్రశ్నించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, డబ్బులు ఉంటే పార్టీ పెట్టడం పాన్ షాప్ పెట్టినంత సులభమైపోయిందని వ్యాఖ్యానించారు. కవితతో "ఊదు కాలదు, పీరు లేవదు" అని తెలంగాణలోని నానుడిని పేర్కొన్నారు. అన్నమీద ఉన్న కోపాన్ని కవిత తన తండ్రి మీద చూపించడం సరికాదని అన్నారు. ఉద్యమకారుడి బిడ్డగా కవితకు గుర్తింపు ఉందని, కానీ ఆమె పోటీ చేస్తే డిపాజిట్ కూడా రాదని అన్నారు. టీఆర్ఎస్ పేరు మీదే పార్టీ పెట్టడం హాస్యాస్పదమని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కవితకు క్లీన్ చిట్ రాలేదని ఆయన తెలిపారు. తనకు మంత్రి పదవి అంశంపై కూడా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించారు. అధిష్ఠానం తనకు హామీ ఇచ్చిందని అన్నారు. తనను మంత్రివర్గంలోకి తీసుకుంటే ఆ పదవికి తప్పకుండా న్యాయం చేస్తానని అన్నారు.

## బీఆర్ఎస్ ఎన్నారై కమిటీలన్నీ రద్దు
### పార్టీని క్షేత్రస్థాయి నుంచి ప్రక్షాళన చేసే దిశగా కేసీఆర్
### ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్నారై కమిటీలన్నీ రద్దు
### సభ్యత్వాల నమోదు తర్వాత కొత్త కమిటీల నియామకం

బీఆర్ఎస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి ప్రక్షాళన చేయాలన్న అధినేత కేసీఆర్ వ్యూహంలో భాగంగా ఇప్పుడు ఎన్నారై విభాగంలో కూడా పెను మార్పులు చోటుచేసుకున్నాయి. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని బీఆర్ఎస్ ఎన్నారై కమిటీలను రద్దు చేస్తున్నట్లు పార్టీ గ్లోబల్ కో-ఆర్డినేటర్ మహేశ్ బిగాల ప్రకటించారు. పార్టీని మరింత పకడ్బందీగా, పద్ధతిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే ఈ రద్దు నిర్ణయం తీసుకున్నారు. పాత కమిటీల స్థానంలో కొత్త రక్తంతో, మరింత ఉత్సాహంగా పనిచేసేలా విభాగాలను పునర్నిర్మిస్తున్నారు. త్వరలోనే విదేశాల్లో ఉన్న పార్టీ మద్దతుదారుల కోసం 'సమగ్ర సభ్యత్వ నమోదు' కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తయిన తర్వాతే, కొత్త నిబంధనల ప్రకారం కొత్త కమిటీలను నియమిస్తారు. ఈ పరివర్తన సమయంలో ఎన్నారై సభ్యులు, మద్దతుదారులు సంయమనంతో ఉండి పార్టీ నాయకత్వానికి సహకరించాలని మహేశ్



## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం మునుగోడు నియోజకవర్గ కార్యదర్శిగా నీళ్ల నర్సింగ్ గౌడ్ ఎన్నిక
### వినతి పత్రాన్ని అందించిన తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ కాచం సత్యనారాయణ

వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో : తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంక్షేమ సంఘం మునుగోడు నియోజకవర్గ కార్యదర్శిగా తెలంగాణ ఉద్యమకారుడు నీళ్ల నర్సింగ్ గౌడ్ ను ఎందుకున్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ కాచం సత్యనారాయణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన- ఐటి పాముల మల్లికార్జున్
### హయత్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన ఘనత ఐటిపాముల మల్లికార్జున్
### అభినందించిన పాఠశాల ఉపాధ్యాయులు- తల్లిదండ్రులు ఐటి పాముల విజయ్ కుమార్ ఫ్యామిలీ



వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో : హయత్ నగర్ జెడ్ పి హెచ్ఎస్ హైస్కూల్లో సి సెక్షన్ లో 10వ తరగతి పరీక్షల్లో టాప్ గా నిలిచిన, ఐటిపాముల మల్లికార్జున్ ను ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు వారి కుటుంబ సభ్యులు ఆ విద్యార్థిని అభినందించారు, ఐటి పాముల మల్లికార్జున్ తండ్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు మా కుమారుడిని అభినందించాను అని తెలిపారు, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా హయత్ నగర్ ప్రభుత్వ పాఠశాల నడుస్తుందని తెలిపారు విద్యార్థులు విద్యలో రాణించాలంటే ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని తెలిపారు ఆ పాఠశాల ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు

## 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తండ త్రివిక్రమ్ గౌడ్
### త్రివిక్రమ్ గౌడ్ అభినందించిన ఉపాధ్యాయులు- తల్లిదండ్రులు తండ వెంకట్ గౌడ్ -రామేశ్వరి



వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో : సంస్థాన్ నారాయణపురం వాస్తవ్యులు తండ వెంకటేష్ గౌడ్ అలియాస్ (ఢిల్లీ భాయ్) రామేశ్వరి ల కుమారుడు తండ త్రివిక్రమ్ గౌడ్ హయత్ నగర్ నారాయణ స్కూల్ లో 10వ తరగతి చదువుతు నేటి 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తండ త్రివిక్రమ్ గౌడ్ 600/571 మార్కులు సాధించాడు. తండ త్రివిక్రమ్ గౌడ్ ను నారాయణ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రులు బంధుమిత్రులు అభినందించారు

### శభాష్... లోకేశ్ వర్కింగ్ స్టయిల్‌ను
## అభినందించిన సీఎం చంద్రబాబు

ఏపీ వైపు చూస్తున్నాయంటే దానికి లోకేశ్ కృషే కారణం. ఆయన సమర్థతను గుర్తించే వర్కింగ్ ప్రెసిడెంట్ అనే అత్యున్నత బాధ్యతను అప్పగించాం. ఇది పదవి కాదు, బాధ్యత" అని చంద్రబాబు స్పష్టం చేశారు. కొత్త కార్యవర్గ కూర్పుపై మాట్లాడుతూ, ఎన్నో సమీకరణాలను పరిగణనలోకి తీసుకున్నామని తెలిపారు. "సీనియార్టీ, సిన్సియార్టీ, సోషల్ రీ-ఇంజనీరింగ్ ఆధారంగా ఈ కమిటీలను ఏర్పాటు చేశాం. సీనియర్ల అనుభవాన్ని గౌరవిస్తూనే, యువతకు, కొత్తవారికి అవకాశాలు కల్పించాం. కష్టపడి పనిచేసిన వారికే పట్టం కట్టాం. పార్టీ చరిత్రలో తొలిసారిగా ఒక మండల పార్టీ అధ్యక్షురాలికి, క్లస్టర్ ఇన్‌చార్జికి పొలిట్ బ్యూరోలో స్థానం కల్పించి 'కార్యకర్తే అధినేత' అనే నినాదాన్ని నిజం చేశాం. మహిళలకు పెద్దపీట వేశాం" అని వివరించారు. మరో మూడేళ్లలో ఎన్నికలు వస్తాయన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని చంద్రబాబు నేతలకు, కార్యకర్తలకు సూచించారు. "2024 ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే ప్రతి బూత్‌లో కూటమికి ఎక్కువ ఓట్లు రావాలి. అదే మనం సరిగ్గా పనిచేసిన దానికి నిదర్శనం. మనం చేసిన అభివృద్ధి, తెచ్చిన మార్పు, పడిన కష్టాన్ని ప్రజలకు వివరించాలి. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ వెంటిలేటర్‌పై ఉంటే, కేంద్రం సహకారంతో దాన్ని గాడిన పెడుతున్నాం. సూపర్ సిక్స్ హామీలను నెరవేరుస్తూ, సంక్షేమాన్ని అందిస్తున్నాం. పోలవరం, అమరావతి పనులు మళ్లీ పరుగులు పెడుతున్నాయి. రాష్ట్రానికి పోయిన బ్రాండ్ ఇమేజ్‌ను తిరిగి తీసుకొస్తున్నాం" అని తెలిపారు.

## కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ సమర శంఖం

సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అనంతరం మే 9న హైదరాబాద్‌లో యువతకు ఇచ్చిన హామీల అమలుపై మరో సభ నిర్వహించనున్నారు. ఈ సమావేశాల ద్వారా ప్రభుత్వ వైఖరిని ప్రజల ముందుకు తీసుకురావాలని పార్టీ భావిస్తోంది. ఇదే తరహాలో ఏడాది పొడవునా కాంగ్రెస్ ప్రకటించిన ప్రతి డిక్లరేషన్‌కు అనుగుణంగా అదే తేదీల్లో, అదే ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించే దిశగా కసరత్తు కొనసాగుతోంది. గతంలో వరంగల్, హైదరాబాద్, చేవెళ్ల, కామారెడ్డి వంటి ప్రాంతాల్లో జరిగిన డిక్లరేషన్ సభలను గుర్తుచేస్తూ, ఆ హామీల అమలుపై ప్రజల్లో చర్చ రేకెత్తించాలనే లక్ష్యంతో ఈ వ్యూహాన్ని అమలు చేయనున్నారు. ప్రస్తుతం చిన్న స్థాయి సమావేశాలు, చర్చా కార్యక్రమాలతో ప్రారంభించి, భవిష్యత్తులో భారీ బహిరంగ సభలకు దారితీసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ కార్యక్రమాల్లో పాల్గొని నాయకులకు దిశానిర్దేశం చేయనున్నట్లు సమాచారం. డిక్లరేషన్ల ప్రకారం ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలయ్యాయో వివరించే ప్రచార సామగ్రిని కూడా సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుంటూ కొనుగోలు కేంద్రాల వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు నిర్ణయించారు.

# పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి: ఓయూ ఐక్య విద్యార్థి సంఘాలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఎప్రిల్ 29... ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మనబోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పలు విద్యార్థి సంఘాలు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించాయి. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా ఉద్యోగాల భర్తీ, ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదలలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించాయి.రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినా విద్యార్థి సమస్యలపై ఎటువంటి స్పందన లేకపోవడం బాధాకరమని పేర్కొన్నాయి. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశాయి. హైకోర్టు తీర్పుపై ప్రభుత్వం పై బెంచ్‌కు వెళ్లి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరాయి.ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి ఎస్సీ, ఎస్టీ, ఈ బీసీ,మైనారిటీ పేద విద్యార్థులు చదువుకుంటున్నారని, ఈ విధానాల్లో ఆలస్యం వారి ఉన్నత విద్యపై ప్రతికూల ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడంలో కాలేజీ యాజమాన్యాలు డబ్బులు వసూలు చేస్తున్నాయని, దీంతో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ఈబీసీ విద్యార్థులకు అమలు చేస్తున్న ర్యాంక్ సీలింగ్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, అన్ని వర్గాలకు సమానంగా పూర్తి స్థాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 10--12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ సహాయంపై ఆధారపడి చదువుకుంటున్నారని గుర్తుచేశారు. అదేవిధంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేసి నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని కోరారు. ప్రైవేట్ విద్యాసంస్థలు వేసవి సెలవుల్లో కూడా నడుస్తున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే త్వరలో "చలో సెక్రటేరియట్", అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్, ఏఐఓబీసీఎస్ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల మధు యాదవ్, జాతీయ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చేరాల వంశీ, ఓయూ విద్యార్థి నాయకులు సాయి కిరణ్, ఈరసాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణపై అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఎప్రిల్ 29...ఓటరు జాబితా సవరణలో భాగంగా మే 1 నుండి ప్రారంభమయ్యే ఇంటింటి సర్వే కార్యక్రమంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ పిలుపునిచ్చారు.సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సమావేశం బుధవారం సీతాఫలమండిలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి పద్మారావు గౌడ్ అధ్యక్షత వహించగా, యువ నేత తీగుళ్ళ రామేశ్వర గౌడ్, సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో అధికారులు మే 1 నుంచి ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను ఓటరు జాబితాతో సరిపోల్చనున్నట్లు తెలిపారు. సర్వే నిర్వహణలో భాగంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓ)తో సమన్వయం చేసుకునేందుకు పార్టీ తరఫున ఇప్పటికే ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.పార్టీ కార్యక్రమాల్లో శ్రేణులు చురుకుగా పాల్గొనాలని, కష్టపడి పనిచేసే కార్యకర్తల వల్లే నాయకులు ఎదుగుతారని, వారి సేవలను జీవితాంతం గుర్తుంచుకుంటామని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి జింకల మల్లేష్,గుండెల్లి మధుకర్,శంకర్,శివ,ఖాజా పాషా,యాకూబ్ షరీఫ్,ఫయాక్,శ్యామ్,జంగం యాదగిరి,గూడ అరుణ్ కుమార్



# మహిళల్ని అన్ని విధాల మోసం చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ

**-కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన సబితా ఇంద్రారెడ్డి**

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి : ఏప్రిల్ 29 :- మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో అర్హులైన 257 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ఒక్కటీ కూడా ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఎంత మంది మహిళలను ఆ స్థాయికి తీసుకెళ్లారో ప్రజలకు చెప్పాలి అని ఆమె ప్రశ్నించారు. రాష్ట్రంలో పాలన పూర్తిగా స్థంభించిపోయిందని, ఎక్కడా అభివృద్ధి కార్యక్రమాలు కనిపించడం లేదని ఆమె ఆరోపించారు. ప్రజలకు అరిచేతిలో స్వర్గం చూపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల ఎమ్మార్వో, మన్నే జయేందర్ ముదిరాజ్. సీనియర్ నాయకుడు లక్ష్మీనరసింహారెడ్డి. తాంద్ర ఇందిరా - దేవేందర్. మేఘనాథ్ రెడ్డి. కాసుల రామకృష్ణారెడ్డి.గుయ్యాని సామయ్య.దామోదర్ గౌడ్. నల్లి శ్రీధర్.ఎగిరి శెట్టి నరేష్.గోరింక రామకృష్ణ. దేవిలాల్. నూతన సర్పంచులు ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పాల్గొన్నారు.



# ఎస్.ఎస్.స్సి ఫలితాల్లో అల్లిపూర్ విద్యార్థుల విజయ కేతనం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 29

బుధవారం రోజు విడుదలైన పదవ తరగతి (ఎస్.ఎస్.సి) ఫలితాల్లో జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని అల్లిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయ దుందుభి మోగించారు. ఈ విద్యా సంవత్సరం పరీక్షలకు హాజరైన 64 మంది విద్యార్థుల్లో 64 మందిలి ఉత్తీర్ణత సాధించి, పాఠశాలకు 100 శాతం ఫలితాలనులి అందించారు. పాఠశాల విద్యార్థిని పెండం హర్షిత 532 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన అందుతుందనే విషయాన్ని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని పేర్కొన్నారు. విద్యార్థులందరినీ ప్రత్యేకంగా అభినందిం చారు. గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్, విద్యార్థుల ప్రతిభను కొనియాడుతూ, అల్లిపూర్ పాఠశాల పేరును జిల్లా స్థాయిలో నిలబెట్టిన విద్యార్థులకు, అందుకు సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# కల్వకుర్తిలో శిశుమందిర్ విద్యార్థుల విజయభేరి




కల్వకుర్తి ఏప్రిల్ 29 వార్త మిర్రర్ ప్రతినిధి:-

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఎస్.ఎస్.సి ఫలితాలలో కల్వకుర్తి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనబరిచి అద్భుత ఫలితాలను సాధిం చారు. మొత్తం 48 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై అందరూ ఉత్తీర్ణులై 100 శాతం ఫలితాన్ని నమోదు చేశారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని జీ. మహాలక్ష్మి 600కు 584 మార్కులు సాధించి పట్టణంలో మొదటి స్థానం దక్కించుకోగా,ఎం. అర్చన 573 మార్కులతో రెండవ స్థానం పొందింది. అలాగే 48 మంది విద్యార్థుల్లో 30 మంది 500కు పైగా మార్కులు సాధించడం పాఠశాల విశిష్టతను చాటిచెప్పింది.ఈ విజయాన్ని పురస్క రించుకుని పాఠశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ సాధు మురళీధర్ రెడ్డి, పాఠశాల కార్యదర్శి గుగ్గిల శంకర్, సహాయ కార్యదర్శి దాచపల్లి మనోహర్, సలహా సమితి సభ్యులు, ప్రధానాచార్యులు సేవకులు రాజు పాల్గొని విద్యార్థులను అభినందించారు.విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారంతో ఈ విజయాన్ని సాధించగలిగినట్లు వారు పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.






# అకాల వర్షాలకు నేలరాలిన వరిపంట

కల్వకుర్తి, ఏప్రిల్ 29 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలంలోని పలు గ్రామాల్లో రైతులు ఎంతో కష్టపడి పెంచిన వరి పంట కోతకు సిద్ధమవుతున్న సమయంలో మంగళవారం సాయంత్రం కురిసిన అకాల వడగండ్ల వర్షం తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. భారీ వర్షం కారణంగా వరి పంటలు నేలవాలిపోయాయి. మరో సుమారు 15 రోజుల్లో కోతకు వచ్చే దశలో ఉన్న పంట దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా బండేల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వాలు పూర్తిగా అండగా ఉండాలన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసి ప్రతి రైతుకు తగిన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు ఆందోళన చెందకుండా ప్రభుత్వం వారి పక్షాన నిలబడాలన్నారు.మండలంలోని పలు గ్రామాల్లో పంటలు నేలవాలడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సంబంధిత అధికారులు వెంటనే నష్టాన్ని అంచనా వేసి నివేదిక సమర్పించాలని ఆయన కోరారు.

# అకాల వర్షం .. రైతన్నకు తీరని నష్టం



కల్వకుర్తి, ఏప్రిల్ 29 (వార్త మిర్రర్ ప్రతినిధి):

ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం రైతులను తీవ్రంగా దెబ్బతీసింది. మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వడగండ్ల వర్షానికి మండలంలోని జీడిపల్లి గ్రామానికి చెందిన రైతు కుమ్మరి శ్రీను వరి పంట నేలకూలింది.ఇంకా పది రోజుల్లో పంట కోతకు సిద్ధంగా ఉండగా, ఈ అకాల వర్షం తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంట కోసం తీసుకున్న అప్పులు ఎలా తీర్చాలో అర్థంకాక తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు తెలిపారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతు కోరుతున్నాడు.



## గాయపడిన సురేష్ గౌడ్‌ను పరామర్శించిన గోలి శ్రీనివాసరెడ్డి

కల్వకుర్తి ఏప్రిల్ 29 వార్త మిర్రర్ ప్రతినిధి:- బిఆర్ఎస్ నాయకుడు తాళ్ల సురేష్ గౌడ్‌ను పరామర్శించిన గోలి శ్రీనివాస్ రెడ్డికల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు తాళ్ల సురేష్ గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆయనను పరామర్శించారు. సురేష్ గౌడ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పడంతో పాటు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, మాజీ ఎంపీటీసీ నాగులు నాయక్, శ్రీను, రమేష్, రామకృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.





# పదో తరగతి ఫలితాలు: విద్యామందిర్ స్కూల్‌లో విద్యార్థుల సంబరాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 29...లాలపేట్ విద్యామందిర్ స్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించడంతో బుధవారం ఆనందోత్సాహాలతో సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి స్వీట్లు పంచుకుని, టపాసులు కాలుస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ లీనా మాధురి మాట్లాడుతూ, తమ పాఠశాల నుంచి పరీక్షలకు హాజరైన విద్యార్థులంతా ఉత్తీర్ణత సాధించి 100 శాతం ఫలితాలు నమోదు చేయడం ఆనందదాయకమని తెలిపారు. జి. ఆశ్రిత్ 562 మార్కులతో, సీహెచ్ మేఘన 527 మార్కులతో స్కూల్ టాపర్లుగా నిలిచారని చెప్పారు. సమీర్ బేగ్, స్వేత కూడా అత్యధిక మార్కులతో ప్రతిభ చాటుకున్నారని పేర్కొన్నారు.కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. ఈ విజయాల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారం కీలకమని అభినందించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ షారోన్ ప్రియదర్శిని, ఉపాధ్యాయులు నుజహాత్, సుల్తానా, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# మే 17 సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలి: తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఎప్రిల్ 29...తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న మే 17 సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని సంఘ నాయకులు పిలుపునిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థి విభాగం అధ్యక్షులు డా. కంభంపాటి సత్యనారాయణ పర్యవేక్షణలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం మాట్లాడుతూ, మే 17న జరగనున్న సర్వసభ్య సమావేశానికి బాధ్యులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో కుమ్మరుల పాత్ర ఎంతో ముఖ్యమని, అయితే వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగం మాట్లాడుతూ, కార్యవర్గ సభ్యులంతా సమన్వయంతో పనిచేసి సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మే 17 సమావేశం ద్వారా ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లి, పరిష్కారానికి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రామన్నోల్ వీరేశం, కార్యదర్శి నాగపురి




నాగేష్, సహాయ కార్యదర్శులు కొత్తపల్లి జయసింహ, రాచకొండ కృష్ణయ్య, గుండాల గోవర్ధన్, ఏరుకొండశ్రీనివాస్,ప్రచార కార్యదర్శులు ఎగిరిశెట్టి వీరన్న, నిమ్మలూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి ఫలితాల్లో గ్రీన్ వుడ్ ప్రభంజనం



వార్త మిర్రర్ మందమర్రి ప్రతినిధి ఏప్రిల్ 29

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గల గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులు ఎస్ఎస్సి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు మాటేటి నిహాల్ 581 మార్కులు, సందేనబోయిన తనుశ్రీ 578 మార్కులు, చుంచు సాయి తేజస్వి 577 మార్కులు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రమోహన్ తెలిపారు. పదో తరగతిలో పాఠశాల విద్యార్థులు 100 శాతం ఫలి తాలు సాధించారన్నారు. మొత్తం 31 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 27 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ భరద్వాజ నాయుడు, ఏజిఎం పవన్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి, హెడ్ మిస్సెస్ క్రిస్టినా, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో అష్టమ బ్రహోత్సవముల మూడవ రోజు ముగింపు

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 29 శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయమ, చింతకుంట చెరువు దగ్గర, జగిత్యాలలో అష్టమ బ్రహ్మోత్సవములు మూడవ రోజు ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, 9.30 ని.లకు స్నపన తిరుమంజనం, అవభృత స్నానం, 11 గ. లకు ఆరోగ్య హోమము, పూర్ణాహుతి, ఋత్విక్ సన్మానం, మహ దాశీర్వచనము, 12 గ. లకు అన్న ప్రసాదం, 6 గ. లకు ఊం జల్ సేవ, యిట్టి కార్యక్రమాలు ఆలయ అర్చకులు శ్రీ రామానుజ ఆచార్య ప్రణయ్ కుమార్, నరేష్, శ్రీ హరి పర్యవేక్షణలో జరిగినాయి. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్. డాక్టర్. వడ్లగట్ట రాజన్న, అధ్యక్షులు ముత్యాల రామలింగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్- లత, మేనేజింగ్ ట్రస్టీ గట్టు రాజేందర్, ప్రధాన కార్యదర్శి వడ్ల గట్ట శంకర్, కోశాధికారి వడ్లగట్ట స్వాతి- గోపి, సహాయ కార్యదర్శి భారతాల రాజసాగర్- గీత, వడ్ల కొండ శ్రీనివాస్ -అర్చన, భూమేష్ దంపతులు,గుండేటి ధనుంజయ, డా.రాజగోపాల్, ఆడెపు శ్రీనివాస్, చెన్నూరి శ్రీధర్, సింహాద్రి, తాటిపల్లి ప్రవీణ్ కుమార్,అన్నపూర్ణ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



# రాయకల్ మండలం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఎస్ఎస్సి ఫలితాలు 2026

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 29

జగిత్యాల జిల్లా రాయకల్ మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో 2026 సంవత్సరానికి సంబంధించిన ఎస్ఎస్సి పరీక్షా ఫలితాలు అత్యంత ఉత్తమంగా నమోదయ్యాయి. ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు: మండలంలోని మొత్తం 15 ప్రభుత్వ పాఠశాలలు ఈ పరీక్షలకు హాజరయ్యాయి. వాటిలో స్థానిక సంస్థల పాఠశాలలు12, కేజీబీవీ--1, ఎంజేపీటీ--మోడల్ స్కూల్--1మొత్తం 491 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అబ్బాయిలు--263, అమ్మాయిలు -- 228, మొత్తం 486 మంది ఉత్తీర్ణులయ్యారు, అబ్బాయిలు -- 259, అమ్మాయిలు -- 227ఉత్తీర్ణత శాతం: మొత్తం: 98.98%అబ్బాయిలు: 98.48%, అమ్మాయిలు: 99.56%, అలాగే మండలంలోని మొత్తం 22 హై స్కూళ్లలో 17 పాఠశాలలు 100% ఫలితాలు సాధించడం విశేషం. ప్రభుత్వ పాఠశాలల టాపర్స్: మండల ప్రథమ స్థానం: కొత్తపేల్లి భావన--మోడల్ స్కూల్, ఇటిక్యాల--569 మార్కులు రెండవ స్థానం: ఎన్ .సంజన -- జెడ్పిహెచ్ఎస్, భూపతిపూర్ -- 568 మార్కులు, అయేషా మహీన్-- జెడ్పిహెచ్ఎస్, భూపతిపూర్ -- 568 మార్కులు. ప్రైవేట్ పాఠశాలల ఫలితాలు: మండలంలో మొత్తం 7 ప్రైవేట్ హై స్కూళ్లు ఉన్నవి. ఈ పాఠశాలలలో కూడా విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ప్రైవేట్ పాఠశాలల టాపర్స్: మండల టాప్ (ప్రైవేట్): చిలుక సహస్రా--575, మార్కులుఅల్లాకొండ సాయిరాం --572 మార్కులు, బిట్ల శ్రావ్య -571 (ప్రగతి హై స్కూల్), సాయి ఆగస్టయాన్--571 మార్కులు, కే .అశ్విత తేజ -- 571 మార్కులు(కృష్ణవేణి టాలెంట్ స్కూల్), ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, కృషి చేసిన ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను, సహకరించిన తల్లిదండ్రులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు రెండూ నాణ్యమైన విద్య అందిస్తున్నాయని, ఈ ఫలితాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి.భవిష్యత్తులో కూడా విద్యార్థులు ఇలాగే మరింత ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, మండల విద్యాశాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేయడమైనది.

# ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 29

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అయోధ్య గ్రామంలో పల్లి సంజన- అంజయ్య దంపతులకు, రాయికల్ పట్టణ 3వ వార్డుకు చెందిన సాథర్ల రత్నమ్మ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు పథకం కింద ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయి నేడు గృహ ప్రవేశం సందర్భంగా వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై ఇందిరమ్మ ఇళ్ళ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపి చీర కానుకగా అందజేసిన జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ గ్రామాన పండగలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు...జగిత్యాల నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు అయ్యాయి. అదనంగా మరొక 2వేల ఇండ్ల మంజూరుకు కృషి చేస్తున్నా. జగిత్యాల పట్టణంలో 4500 డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది. జగిత్యాల నియోజకవర్గ పరిధిలో ప్రతి గ్రామాన 20 ఇండ్ల కు తక్కువ కాకుండా నిర్మాణాలు జరుగుతున్నాయి అని అన్నారు. అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం. గత ప్రభుత్వం అమలు చేసిన అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తూ నూతన పథకాలు ప్రజలకు అందించడం జరిగింది. కొంచెం ఆలస్యం అయినా రైతు భరోసా కూడా రెండవ విడత అందజేయటం జరిగింది. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందించే విధంగా కృషి చేయాలని అన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకే అని అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు..50 ఏండ్ల క్రితం మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల తర్వాత నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి ఆద్వర్యం లో పేద మధ్యతరగతి ప్రజలకు



సొంతింటి కల సాకారం అయింది అని అన్నారు. జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కట్కం రవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్రావు, సీనియర్ నాయకులు కోల శ్రీనివాస్, ఏనుగు మల్లారెడ్డి, గన్నె రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ జీవన్ రెడ్డి, కౌన్సిలర్లు రాకేష్, పల్లికొండ గంగాధర్, ఉపసర్పంచ్ తాలూకా రాజేశం, మాజీ ఎంపిటిసి రవి, నాయకులు సురేష్, వినోద్ రావు, నర్సయ్య, తిరుపతిరావు, మాజీ సర్పంచ్ ముత్తయ్య, స్థానిక వార్డు సభ్యులు తిరుపతి, జలంధర్ రెడ్డి, జగన్, పవన్, బాలయ్య, అధికారులు, పాల్గొన్నారు.



# ఎస్వీఆర్ సెమీ రెసిడెన్షియల్ దేవరకొండ విద్యార్థి ప్రభంజనం

## డివిజన్ స్థాయిలో 591 మార్కులు మొదటి,

## జిల్లా స్థాయిలో రెండో ర్యాంకు సాధించిన విద్యార్థి సయ్యద్ అబ్దుల్

## అభినందించి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రిన్సిపాల్ పొట్టుముత్తు మహేష్, వాస శ్రావణ్

దేవరకొండ ఏప్రిల్ 29 వార్త మిర్రర్ దేవరకొండ పట్టణంలోని ఎస్వీఆర్ సెమీ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన విద్యార్థి సయ్యద్ అబ్దుల్ 2025- 26 సంవత్సరానికి గాను బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 591/600 అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు మరియు ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు. ఇటీవల వెలువడిన ఫలితాలలో అబ్దుల్ డివిజన్ స్థాయిలో ( మొదటి ) ర్యాంకు, అలాగే జిల్లా స్థాయిలో (ద్వితీయస్థానం ) ర్యాంకు సాధించి సత్తా చాటారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపాల్ పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థినికి శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంచి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రతినిధులు పొట్టుముత్తు మహేష్ , వాస శ్రావణ్ లు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థి సయ్యద్ అబ్దుల్ క్రమశిక్షణతో కూడిన చదువు, పట్టుదలే నేడు ఈ విజయానికి బాటలు వేసిందని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో మా పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎల్లప్పుడూ ముందుంటుంది. డివిజన్ మరియు జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించడం మా పాఠశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనం అని పేర్కొన్నారు. అత్యుత్తమ డివిజన్ జిల్లా ర్యాంకు సాధించిన సయ్యద్ అబ్దుల్‌ను పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు మరియు తోటి విద్యార్థులు అభినందనలతో ముంచెత్తుతున్నారు. భవిష్యత్తులో విద్యార్థి అబ్దుల్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు సైతం విద్యార్థికి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులుపందిరి సచిన్ 587, కుంచకూరి సావి 587, మారం విశ్రుత 587, అమ్మిరెడ్డి నాగశ్రీ 582, షేక్ జుహేద్ 570 అత్యుత్తమ మార్కులు సాధించారని తెలిపారు.

# హిందూ ధర్మ రక్షణకై కులాలు, రాజకీయాలకు అతీతంగా హిందువులు ఏకం కావాలి..

## హిందూ ధర్మ పరిరక్షణ, వ్యక్తి నిర్మాణం ఆర్.ఎస్.ఎస్. ధ్యేయం...

## హిందూసేన వ్యవస్థాపకులు, భగవద్గీత ప్రచారకులు పూజ్య శ్రీశ్రీశ్రీ రాధామనోహర్ దాస్ జీ...







వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 29

జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిరం ఆవరణలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు ఎనగందుల రమేష్, ప్రధాన కార్యదర్శి దాసరి గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా హిందూ సమ్మేళనం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమానికి భగవద్గీత ప్రచారకులు, హిందూసేన వ్యవస్థాపకులు పూజ్య శ్రీశ్రీశ్రీ రాధామనోహర్ దాస్ జీ, ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత గ్రామ వికాస్ ప్రముఖ్ జిన్న సత్యనారాయణ రెడ్డి, మహిళా వక్త డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు మచ్చ జ్యోత్స్న లు ప్రధాన వక్తలుగా హాజరై హిందూ సమాజ ఐక్యతపై పలు కీలక సందేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, హిందూ ధర్మ రక్షణ కోసం కులాలు, రాజకీయాలకు అతీతంగా ప్రతి హిందువు ఒకే వేదికపైకి రావాలని, హిందూ ధర్మాన్ని పరిరక్షించే వారినే ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. హిందుత్వం అనేది కేవలం మతపరమైన భావన కాకుండా, మానవాళి శ్రేయస్సు కోరే ప్రపంచంలోనే శ్రేయష్కరమైన ఉన్నత జీవన విధానమని, దేశభక్తి, సేవాభావం, నైతిక విలువలు పెంపొందించుకోవడం ద్వారా సమాజంలో సానుకూల మార్పులు సాధ్యమవుతాయని వివరించారు. దేశంలో హిందూ సంఘటన కోసం ఆర్ఎస్ఎస్ స్థాపించబడిందని, వందేళ్లుగా దేశభక్తి, ధర్మపరిరక్షణ, జాతీయ భావాలు కలిగిన దేశభక్తులను తయారు చేస్తోందని పేర్కొన్నారు. ఇతర సంస్థల, పార్టీల మాదిరిగా సంస్థకు జై, సంస్థలను నడుపుచున్న వారికి జై అంటారని కాని ఆర్.ఎస్.ఎస్ లో మాత్రం వాటికి భిన్నంగా భారత్ మాతాకీ జై అంటారని అన్నారు. ఆర్ఎస్ఎస్ అర్థం కావాలంటే, ఏం చేస్తుందో తెలియాలంటే ఇదొక్క ఉదాహరణ చాలని అన్నారు. పంచపరివర్తన ద్వారా కుటుంబ వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని, కుటుంబ విలువలు, సామాజిక సమరసత, స్వదేశీ భావన, పర్యావరణ పరిరక్షణ, పౌర నియమాలు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. అనైక్యత కారణంగా గతంలో దేశం ఎన్నో విభజనలను ఎదుర్కొందని గుర్తుచేస్తూ, ఇప్పటికైనా హిందువులు ఐక్యంగా ఉండటం అత్యవసరమని అన్నారు. హిందూ అనే పదం ఉత్తమమైన జీవన విధానాన్ని సూచిస్తుందని, వివిధ విశ్వాసాలను కలిగిన విశాల సంస్కృతి హిందూ ధర్మమని వివరించారు. ఈ సందర్భంగా సమాజంలో పెరుగుతున్న కొన్ని సవాళ్లపై కూడా వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. యువతలో మాదక ద్రవ్యాల వినియోగం పెరుగుతుండడం, దాని వల్ల వ్యక్తిగత జీవితం, కుటుంబాలు, సమాజంపై పడుతున్న దుష్ప్రభావాలను వివరించారు. అలాగే లవ్ జిహాద్, ప్రేమ పేరుతో జరిగే మోసపూరిత సంబంధాలు, యువతుల భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయని, ప్రాణాంతకంగా మారుతున్నాయని హెచ్చరిస్తూ, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. యువతలో చైతన్యం పెంచడం, సంస్కార విలువలను బలపరచడం అవసరమని పేర్కొన్నారు.మహిళల పాత్రపై ప్రత్యేకంగా మాట్లాడిన వక్తలు, కుటుంబం నుంచే సంస్కార మార్పు ప్రారంభమవుతుందని, పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం మహిళల బాధ్యత అని తెలిపారు. అమ్మాయిలు ధైర్యంగా ఉండి, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనే స్థైర్యం పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భగవద్గీత శ్లోకాల పఠనం, సామూహిక శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం, భజనలు, వేదపండితులు మునుగోటి భరత్ శర్మ, మునుగోటి సాయి శర్మలు, చెరుకు మహేశ్వర శర్మలు మహిళలచే గోపూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అల్పాహారం, అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు నాగార్జున, ఏఎస్ఐ దేవేందర్ నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి, కల్లెడ చిన్న ధర్మపురి, కూనారపు అనూష-భూమేష్, తోపారపు ప్రశాంతి -సురేష్, వేముల మౌనిక-రాము, పుర్రె శ్రీధర్, గుడికోట ఆలయ చైర్మన్ మచ్చ శ్రీధర్, ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్, జిల్లా గ్రామ వికాస ప్రముఖ్ తోపారపు రవీందర్, డాక్టర్ రాజారెడ్డి, బొమ్మకంటి రాంగోపాల్, నగర కార్యవాహ్ చెంగళి మహేష్, ఖండ సామాజిక సమరసత ప్రముఖ్ ఎద్దండి రాజు, కాయితి గంగాధర్, సామల్ల సతీష్, కుర్మ మల్లారెడ్డి, గన్నవరం గంగాధర్, బోడ్గం మోహన్ రెడ్డి, చంద రమేష్, బస్వరాజ్, మామిడాల లక్ష్మీనారాయణ, గాజెంగి అశోక్, రమేష్, వీరబత్తిని శంకర్, శ్రీగద్దె సుమన్, మంతెన మహేందర్, అధ్యాపకులు, కుల సంఘాల పెద్దలు, మహిళలు, యువత, చిన్నారులు, 3200 మంది హిందూ బంధువులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో విశాల భారతి విజయకేతనం





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 29

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో చౌటుప్పల్ మండల కేంద్రంలోని విశాల భారతీయ హై స్కూల్ విద్యార్థులు 100% ఫలితాలతో విజయకేతనశీ ఎగరవేశారు. 100% ఫలితాలు సాధించినారు పాఠశాల కరస్పాండెంట్ విసం చైతన్య క్రాంతివర్ధన్ రెడ్డి అభినందించారు. కొలుకులపల్లి పుష్ప 554 ప్రథమ స్థానంతో, బొమ్మగాని కార్తీక్ 543 ద్వితీయ స్థానంతో, తాళ్లూరి సాయి గంగా సుహాని 542, శివ కౌశిక్ 509, ఒంటెద్దు అక్షర 502, విద్యార్థులను పుష్పగుచ్చాలతో అభినందించారు. రీసెంట్ చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఆంజనేయులు, ఆంటోనీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని విజేతలు సాధించిన విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు జరిగింది..

# కలెక్టర్ ను సత్కరించి సమాచార హక్కు చట్టం రక్షణ సమితి సభ్యులు

దేవరకొండ ఏప్రిల్ 29 వార్త మిర్రర్::::::

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన హేమంత్ కేశవ్ పాటిల్ ను సమాచార హక్కు చట్టం రక్షణ సమితి సభ్యులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం వారితో మాట్లాడుతూ ఆర్.టి.ఐ సమాచార హక్కు చట్టం పై ప్రజలలో అవగాహన కల్పిస్తూ ప్రజల కోసమే రూపొందించబడిన ఆర్టిఐ పై ప్రజలలో మరింత మేలుకొలుపును పెంపొందించే దిశగా ముందుకు తీసుకెళ్లాలని ప్రజలు ప్రభుత్వం రూపొందించిన చట్టాలను వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరికి చట్టంలో ప్రశ్నించే అధికారం ఉందని ప్రజలు ప్రభుత్వ అధికారులు పనితీరులోనీ ప్రజల స్వంతమైన చట్టపరమైన అంశాలను ప్రజలు ఉపయోగించు విధంగా వీలు కల్పించాలని కలెక్టర్ కోరడం జరిగింది.రానున్న రోజులలో సమాచార హక్కు చట్టంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలలో అవగాహన కొరకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయబోతున్నామని ఈ అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ సహకరించాలని వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.డి. అజీమ్, రాష్ట్ర కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి కార్యవర్గ సభ్యులు దేవేందర్ కిట్టు పటేల్, వసంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

